# పూర్వులు - నమ్మకాలు

నేను మా అమ్మ మాగంటి ప్రసూన గారి వద్ద, అమ్మమ్మ కాశీభట్ల కమలమ్మ గారి వద్ద , రాయలసీమ మిత్రుడు కాపు కుమార్ మరియు ఇంకా కొద్ది మంది ఇతర మిత్రులు, సహోద్యోగుల ద్వారా విన్న , అలవాటు అయిన కొన్ని నమ్మకాలు ఇక్కడ పొందుపరిచాను.

ఈ నమ్మకాలు అనేవి మన పూర్వులు పిచ్చితనంగా పెట్టలేదు. వీటిలో కొన్నిటిని చూస్తే , ఎంతో ఆలోచించి ఈ నమ్మకాలని జనావళిలో ప్రాచుర్యానికి తీసుకుని వచ్చారు అని అనిపిస్తుంది. ఇది నా అభిప్రాయం మాత్రమే.

ఈ కాలంలో కూడా ఈ పిచ్చి నమ్మకాలు ఏమిటి అంటే నేను సమాధానం చెప్పలేను. మన కన్నా ఎంతో వివేకవంతులు, విజ్ఞానవంతులు అయిన పెద్దవారు నిర్దేశించినవి పాటించటం మటుకు మాత్రమే నాకు తెలుసు.

మీకు తెలిసినవి, మీరు పాటించేవి ఏవన్నా ఉంటే పంపించమని విజ్ఞప్తి.

- నిప్పును నోటితో ఊదరాదు
- అరికాళ్ళని నిప్పులో కాల్చుకోరాదు
- మంచం కింద అగ్నిని పెట్టుకోరాదు
- అగ్నిపై నుండి దాటకూడదు
- సంధ్యాకాలంలో నిద్రపోరాదు
- భూమిపైన కాలితో రాయకూడదు
- నీటిలో ఉమ్మి వేయకూడదు.
- తనకంటే పెద్దవాడు నిద్ర పోతున్నప్పుడు తట్టి లేపకూడదు



PDF created with pdfFactory trial version www.pdffactory.com

- ఒంటరిగా ఇంట్లో ఎప్పుడూ పడుకోకూడదు
- నీళ్ళు తాగుతున్న ఆవుని నిలువరించకూడదు
- పాలు తాగుతున్న దూడని నివారించకూడదు
- నూనె పూర్తిగా పిండివేసిన పిండి వంటలు భుజింపరాదు
- కడుపు పూర్తిగా నిండునట్లు భుజింపరాదు
- కుడుములు, దోసెలు మొదలయినవి తొడ మీద పెట్టుకుని తినకూడదు
- స్నేహపూర్వకంగానైనా భుజం మీద తట్టరాదు
- కంచు పాత్రలో కాళ్ళు కడుగుకొనరాదు
- పగిలిన పాత్రల్లో తినకూడదు
- గుడ్డి ఎద్దులు, తోకలేని ఎద్దులు కట్టిన ఎడ్లబండిలో ప్రయాణం చేయకూడదు
- గోళ్ళని దంతాలతో తీయకూడదు
- గడ్డిని తుంచకూడదు
- రాత్రి పూట చెట్ల కింద పడుకోకూడదు
- తన చెప్పులని తనే మోసుకుని పోకూడదు
- మంచం మీద పడుకుని తినకూడదు
- సూర్యాస్తమయం అయ్యాక నువ్వులతో ఉన్న యే పదార్థాలు తినకూడదు
- ఎంగిలి చేతులతో ఎక్కడికి పోకూడదు
- కాళ్ళు కడుక్కుని , తడి కాళ్ళతో భోజనం చేసేవాడు దీర్ఘాయుష్షు కలవాడు అవుతాడు
- రెండు చేతులతో తల గోక్కోకూడదు
- భోజనం చేస్తూ శిరస్సు ముట్టుకోకూడదు
- కోపంతో కూడా జుట్టు పట్టుకుని కొట్టరాదు
- భోజనం చేసిన తరువాత స్నానం చేయకూడదు



PDF created with pdfFactory trial version www.pdffactory.com

- జ్వర పీడుతుడయినప్పుడు స్నానం చేయకూడదు
- మధ్య రాత్రి పూట స్నానం చేయకూడదు
- ఎంగిలి చేత్తో ఆవుని, బ్రాహ్మణుడిని, అగ్నిని తాకకూడదు
- కాలకృత్యాలు తీర్చుకున్నాక కాళ్ళు తప్పక కడుక్కోవాలి
- పెద్దలు ఇంటికి వచ్చినప్పుడు వారికి నమస్కారం చెయ్యాలి
- ఎవరిపైనా కోపంతో కళ్లని ఎత్తకూడదు
- పెద్ద అన్న తండ్రితో సమానం
- బంగారాన్ని దానంగా స్వీకరిస్తే ఆయుష్షు క్షీణిస్తుంది, కానీ దానం చేసినవాడి ఆయుష్షు పెంచుతుంది అట
- కాలితో అన్నాన్ని ఎప్పుడూ తన్నకూడదు
- కీటకాలు పడ్డ అన్నాన్ని ఎప్పుడూ భుజించకూడదు
- కుక్కలు ముట్టిన అన్నాన్ని భుజించకూడదు
- వైద్యుడి ఇంట్లో అన్నం ఎప్పుడూ తినకూడదు - అది చీముతో సమానం అట
- చేసిన దానాన్ని ఎప్పుడూ చెప్పుకోకూడదు
- వెల్లుల్లి, నీరుల్లి, పుంటికూర, తెల్లపాయలు మొదలయిన వస్తువులు బ్రాహ్మణులు భుజించరాదు.
- శవాన్ని ముట్టుకున్న వారికి పది దినాల అశౌచము ప్రాప్తిస్తుంది
- కూరగాయలు, దుంపలు, పళ్ళు మొదలయినవాటిని నీటితో ప్రోక్షణ చేయవలెను
- వస్త్రాలను నీటిలోనే పిండాలి
- పట్టు వస్త్రాలని, ఉన్ని కంబళ్ళు - చౌడు మన్నుతో శుద్ధి అవుతాయి
- శాలువాలు మారేడు పళ్ళతో శుద్ధి అవుతాయి
- తెల్లని పట్టుని తెల్ల ఆవాల పొడితో శుద్ధి చెయ్యాలి
- పక్షి నోటినుండి జారిన పండు పరిశుద్ధమయినది
- స్త్రీ సంగమం చేస్తే స్నానం చెయ్యవలెను



PDF created with pdfFactory trial version www.pdffactory.com

- నిద్ర లేచాక, ఉమ్మి వేసాక, తుమ్మాక నీరు ఆచమనం చెయ్యవలెను
- కుర్చీలో కూర్చుని కాళ్ళు ఊపకూడదు
- కాలి బొటనవేలు మడిచి భూమి మీద పెట్టకూడదు
- రాత్రిపూట చింతకాయ, నిమ్మకాయ, ఉసిరి ఊరగాయలు తినకూడదు
- మండుతున్న బొగ్గులని ఎన్నడూ పారవేయకూడదు
- వెలుగుతున్న దీపాన్ని నోటితో ఆర్పకూడదు
- అగరువత్తుల్ని వెలిగించాక నోటితో ఊది ఆర్పకూడదు. చేత్తోనే గాలి విసిరి ఆర్పాలి.
- సూర్యాస్తమయం తర్వాత కుండలు తయారు చెయ్యకూడదు
- క్షురకర్మ చేయించుకుని వచ్చాక స్నానం అయ్యేంతవరకు వేరే వస్తువులని తాకరాదు.
- అరుగుల మీద కూర్చుని కాళ్ళు ఊపకూడదు.
- వేయించిన వేరుశనక్కాయలు తిన్నాక ఒక చిన్న బెల్లం ముక్క నోట్లో వేస్కోవాలి
- కంది పప్పుతో చేసిన పప్పు అరగటానికి , పప్పుని నెయ్యితో భుజించాలి.
- పొట్లకాయ కూర, గుడ్డు ఒకేసారి తినకూడదు
- నెలల పసికందుని "కోతి" అని ఎన్నడు అనకూడదు
- ఖాళీగా ఉన్న ఉయ్యాలని ఊపకూడదు
- స్నానం చేసేటప్పుడు నీళ్ళు పోసుకునే పాత్ర మొత్తంగా ఖాళీ చెయ్యకుండా, నీరు ఒక చెంబుడు అయినా వదిలిపెట్టాలి.
- పసిపిల్లలని సాయంత్రం పూట తప్పనిసరిగా బయటికి తీసుకుని వెళ్ళాల్సి వస్తే , నెత్తి మీద ఒక గుడ్డ కప్పి తీసుకుని వెళ్ళాలి.
- బావిలో ఖాళీ చేద వేసి ఎప్పుడూ వదిలిపెట్టకూడదు.
- బావి చప్టా మీద పడుకుని ఒరల మీద కాళ్ళు పెట్టకూడదు
- బావి ఒరల మీద కూర్చుని కాళ్ళు ఊపకూడదు



PDF created with pdfFactory trial version www.pdffactory.com

- ఏదన్నా ముఖ్యమయిన పని మీద బయలుదేరినప్పుడు ఒంటి బ్రాహ్మడు ఎదురుపడితే , ఇంట్లోకి వెళ్ళి కాళ్ళు కడుక్కుని , ఒక రెండు నిముషాలు కూర్చుని మళ్ళీ బయలుదేరాలి
- ఇంట్లోనుంచి బయటికి వెళ్ళేటప్పుడు - "వెళ్తున్నాను" అని చెప్పకూడదు. ఎప్పుడూ "వెళ్ళొస్తాను" అని మాత్రమే చెప్పాలి
- కింద కూర్చుని ఉన్నప్పుడు , కాళ్ళపైనుంచి దాటకూడదు
- ఈశ్వర దర్శనం చేసినప్పుడు తప్పక , నందీశ్వరుడి కొమ్ముల మధ్యలో నుంచి దైవ దర్శనం కావించి , తోకని స్పృశించి నమస్కారం చెయ్యాలి
- దైవదర్శనం అయ్యాక , గుడిలో ఉన్న మంటపం మీద నుంచి గాలిగోపురం దర్శనం కూడా చెయ్యాలి
- పిల్లిని చంపిన వాడు బంగారంతో పిల్లి బొమ్మని తయారు చేయించి దానం చెయ్యాలి
- నిద్రలేవగానే అరచేతిని చూసుకోవాలి. దేవుడిని తలుచుకోవాలి.
- ఎక్కడికి అయినా బయలుదేరినప్పుడు నల్లపిల్లి ఎదురు రాకూడదు
- ఏ పని అయినా మొదలుపెట్టేటప్పుడు ఎవరు అన్నా తుమ్మితే , అశుభం జరుగుతుంది
- బయటికి బయలుదేరేటప్పుడు "ఎక్కడికి?" అని అడగకూడదు.
- నిండుగా నీళ్ళతో ఉన్న చెరువులకి ఎప్పుడూ గండి కొట్టకూడదు
- దేవుడికి కొట్టే కొబ్బరి కాయకి ముచ్చిక ఉండాలి
- సున్నం, వక్కలు లేకుండా తమలపాకులు ఎప్పుడూ వేసుకోకూడదు
- నెలల పిల్లలు, పసిపిల్లలు ఉన్న ఇళ్ళలోకి వెళ్ళే ముందు తప్పక కాళ్ళు, చేతులు కడుక్కోవాలి
- ఆడపిల్లలని ఎప్పుడూ "శనిదేవత" అని పిలవకూడదు.
- శుభకార్యాలకి నలుపు వస్త్రం పనికి రాదు
- బయటికి బయలుదేరినప్పుడు కుడి పక్క నుంచి కాకి వెళ్తే అది



PDF created with pdfFactory trial version www.pdffactory.com

అశుభం.

- వ్యాపారం చేసేవాడు ఎప్పుడూ బోణీ వస్తువు అప్పుగా ఇవ్వకూడదు
- భాద్రపదంలో దూడని కన్న ఆవు అశుభానికి చిహ్నం.
- మాఘంలో దూడని కన్న గేదె అశుభానికి చిహ్నం.
- సోమవారం, శనివారం తూర్పు దిశగా ప్రయాణం ప్రారంభించకూడదు
- ప్రయాణం మొదలుపెట్టేటప్పుడు ముగ్గురుగా బయలుదేరకూడదు. ముందు ఇద్దరు తరువాత ఒకళ్ళు బయలుదేరాలి.
- నెలల పసికందు ఉన్న గది గుమ్మానికి ఒక పైపు చెప్పు, ఒక పైపు కలబంద ఆకు వేళ్ళాడతీయాలి
- ఇంటికి విశాలమయిన వీధి గుమ్మం, చిన్న పెరడు మంచిది కాదు.
- ఇంటికి చిన్న వీధి గుమ్మం, విశాలమయిన పెరడు మంచిది.
- ఎప్పుడూ తల ఊపుతూ ఉండే ఎద్దు మంచిది కాదు
- చిత్త నక్షత్రం మంచిది కాదు. ఎందుకంటే అది చిత్రగుప్తుల వారి నక్షత్రం
- ఆడ పిల్ల ఎప్పుడూ సంతానంలో బేసి సంఖ్యలో పుట్టాలి
- కవలలు ఎప్పుడూ ఇద్దరూ మగపిల్లలుగా కాని , ఇద్దరూ ఆడపిల్లలుగా కాని ఉంటే చాలా శుభప్రదం. అదే ఆడపిల్ల, మగపిల్ల జతగా పుడితే అశుభం
- పసిగుడ్డుకి అద్దం చూపించకూడదు
- పిల్లల మొదటి దంతం రాలిపోతే ఆవు పేడలో పెట్టి, అది పిడక కింద చేసి ఇంటి మీద వెయ్యాలి.
- గర్భిణి ఉన్న ఇంట్లో, పిచ్చుక గూడు కడితే అత్యంత సుఖ ప్రసవం అవుతుంది .
- పిల్లలకి దిష్టి సాయంత్రం పూటే తీయాలి.



PDF created with pdfFactory trial version www.pdffactory.com

- పిల్లలకి దిష్టి తీసాక, కళ్ళు - ముంజేతులు - కాళ్ళు నీళ్ళతో కడగాలి.
- కప్పల పెళ్ళి చేస్తే వానలు సమృద్ధిగా కురుస్తాయి
- పదమూడు సంఖ్య అశుభం
- పాలపిట్ట దర్శనం శుభకరం
- ఇంటి గుమ్మానికి మిరపకాయలు తలకిందులుగా వేళ్ళాడతీస్తే, చెడు శక్తులు గుమ్మం దాటి లోపలికి రాలేవు
- వెలిగే దీపం చప్పున ఆరిపోతే అశుభం
- వధువు తన పెళ్ళిరోజు, తాళి కట్టేంతవరకు వరుడి ముఖం చూడకూడదు
- ఇల్లు ఊడుస్తున్నప్పుడు చీపురు ఎవరికీ తగలకూడదు
- శుక్రవారం అద్దం పగిలితే అశుభం
- వేసి ఉన్న నిచ్చెన కింద నడవటం అశుభం
- ఇంటి గుమ్మం మీద ఎక్కి నిలబడకూడదు
- గొడుగుని నట్టింట్లో విప్పకూడదు. బయటకు వెళ్ళినతరువాతే విప్పాలి.
- ఇంట్లో నుంచి బయటకు వెళ్తున్నప్పుడు గాని, ఇంటి లోపలికి వస్తున్నప్పుడు కాని - కుడి కాలి ఉపయోగం అత్యంత శుభకరం
- సాలె పురుగు మీ మీద పాకితే మీకు కొత్త బట్టలు ప్రాప్తం ఉంది అన్న మాట
- శునకం ఏడవటం అశుభం
- పగటిపూట గుడ్లగూబని చూస్తే అశుభం
- గర్భవతులు శవాలు ఉన్న చోటికి పోకూడదు
- దువ్వుకుంటున్నప్పుడు దువ్వెన కిందపడిపోతే అశుభం
- వేసుకున్న పగడాలు రంగు మారితే అశుభం
- వంతెన మీద నిలబడి స్నేహితులకి వీడ్కోలు పలకకూడదు



PDF created with pdfFactory trial version www.pdffactory.com

- కొత్త ఇంట్లోకి మారినప్పుడు కొత్త చీపురు కొనుక్కోవాలి. పాత చీపురుని పొరపాటున కూడా వెంట తీసుకుని పోకూడదు
- కాలు దురద పెడితే , త్వరలో ప్రయాణ యోగం ఉన్నదన్న మాట
- ఉత్తరం వైపు తల పెట్టి పడుకోకూడదు
- ఉప్పుని ఒకరి చేతికి మనం స్వయంగా అందించకూడదు
- వీధికి ఎదురుగా ఇల్లు కట్టుకోకూడదు.
- చేపలు తినేటప్పుడు తోక దగ్గర మొదలు పెట్టి తల వైపు తినాలి
- కొంగుకి ముడి వేసి పెట్టుకోవటం ఎల్లప్పుడూ శుభకరం
- వాన పడుతున్నప్పుడు చెట్టు కింద ఎప్పుడూ నిలబడకూడదు
- ఆడవారు ఈల వేయకూడదు
- మన పక్కన వారు ఎవరన్నా ఆవలిస్తే మనకు కూడా ఆవలింత వస్తుంది .
- ముక్కు మీద దురద పెడితే , అది కలహానికి సూచకం
- గోళ్ళు ఇంట్లో ఎప్పుడూ కత్తిరించుకోకూడదు
- ఇంట్లో తేనె పుట్ట కడితే అశుభం
- పసిగుడ్డు పడుకునే మంచం కింద పాత చీపురు , పాత చెప్పు పెడితే చాలా మంచిది
- సూర్యాస్తమయం తరువాత చీపురుతో ఇల్లు ఊడవకూడదు
- ఆవులు తోక ఎత్తి నిలబడితే అది రాబోయే వర్షానికి సూచన
- నది, కాలువ దాటుతున్నప్పుడు నదిలోకి కాని కాలువలోకి కాని డబ్బులు వేసి ఏదన్నా కోరుకుంటే , అది తప్పక సిద్ధిస్తుంది
- భోజనం చేసేటప్పుడు నాలిక కొరుక్కుంటే, అది కొద్ది సేపటి క్రితం చెప్పిన అబద్ధానికి సంకేతం
- తోకచుక్క రాలితే అశుభం
- భోజనం చేసేటప్పుడు పొలమారితే, ఎవరో కావలసిన వారు తలుచుకుంటున్నారు అని అర్థం



PDF created with pdfFactory trial version www.pdffactory.com

- ఉల్లిపాయలు మండిస్తూ కోరుకున్న కోరిక తప్పక తీరుతుంది
- కొవ్వొత్తి , గుడ్డి దీపం వెలుతురులో అద్దంలో మన మొహం మనమే చూసుకోకూడదు
- పాలు పొంగితే శుభ సూచకం
- బల్లి కలలో కనపడితే , ప్రియమైన వారు అనుకున్న వారిలో శత్రువులు ఉన్నారు అన్న మాట
- కీచురాయి ఇంట్లో అరిస్తే శుభం
- కుడి చెవి దురద పెడితే శుభం
- ఎడమ చెవి దురద పెడితే అశుభం
- కుడి కన్ను అదిరితే శుభం
- ఎడమ కన్ను అదిరితే అశుభం
- కలలో చేప కనపడితే , తెలిసిన ఆడవారిలో ఒకరు గర్భవతి అయ్యారు అన్న మాట
- కుట్టుడు పని శుక్రవారం మొదలుపెట్టకూడదు
- అనుకోకుండా బట్టలు తిప్పివేసుకుంటే శుభం జరుగుతుంది
- నడుస్తూ ఉన్నప్పుడు బట్టలు ఏదన్నా ముళ్ళపొదకి పట్టుకుని చిరిగితే ధనం లభిస్తుంది
- గబ్బిళం ఉన్న ఇల్లు అశుభానికి చిహ్నం
- శుక్రవారం గోళ్ళు తీయకూడదు
- పిచ్చుకలు ఉన్న ఇళ్ళు శుభకరం
- ఒంటి మీద వేసుకుని ఉన్నప్పుడు బట్టలని కుట్టకూడదు
- పుట్టినప్పుడు గుప్పెట తెరిచి ఉన్న శిశువు ప్రపంచాన్ని శాసించేవాడు అవుతాడు
- యాచకానికి వచ్చిన బ్రాహ్మణుడికి బిచ్చం వేయకపోతే కాశీలో గోవుని చంపినంత పాపం
- నల్ల కుక్క వెంబడి పడి వస్తే అశుభం



PDF created with pdfFactory trial version www.pdffactory.com

- గుర్రం వదిలిన గాలి పీలిస్తే కోరింత దగ్గు ఉపశమిస్తుంది
- తేనెటీగ చేతి మీద వాలితే ధనం లభిస్తుంది. అదే శిరం మీద వాలితే యశస్సు లభిస్తుంది
- ఇతరుల చెప్పుల మీదుగా నడవటం అశుభం
- పొలంలో సాయంకాలం పిట్టల కూతలు ఉత్తరం వైపు నుంచి వస్తే అశుభం, పడమర నుంచి అయితే పాడీపంటలు సమృద్ధి, దక్షిణం నుంచి అయితే అదృష్టం, తూర్పు నుండి అయితే మంచి ప్రేమ ఆప్యాయతలు లభిస్తాయి
- ఏదన్నా పని మీద బయలుదేరినప్పుడు, నెత్తి మీద పిట్ట రెట్ట వేస్తే శుభం జరుగుతుంది
- సీతాకోకచిలుకలు ఇంట్లోకి వస్తే అదృష్టం
- లేగదూడని వీపు మీద చరచటం అశుభం
- సాయంత్రంపూట ఆవులు పొలంలో పడుకుని ఉంటే వాన ఖచ్చితంగా పడుతుంది
- గాడిద మీద ఎక్కి వెనక్కి తిరిగి కూర్చుంటే దంతాల నొప్పి తగ్గుతుంది
- ఆడపిల్లలు ఎగిరే తూనీగని పట్టుకుంటే వివాహం అవుతుంది
- ఒక నక్క కనపడితే శుభం. నక్కల గుంపు కనపడితే అశుభం
- తీతువు పిట్ట అరిస్తే అశుభం
- నెమలి ఏడిస్తే తుఫాను సమీపిస్తోంది అన్న మాట
- అర్ధరాత్రి కోడి కూస్తే దయ్యం వచ్చినట్టు లెఖ్ఖ
- రాబందుని చూస్తే అశుభం
- శనివారం గుండు గీసుకుంటే అశుభం
- ఇంద్రధనస్సు శుభసూచకం
- గంటలు మోగటం శుభసూచకం
- ఎవరు అన్నా మాటాడుతున్నప్పుడు తుమ్మితే ఆ మాట సత్యం అన్న మాట



PDF created with pdfFactory trial version www.pdffactory.com

- శనివారం పూట నూనె కొనకూడదు
- వంట గదిలోకి చెప్పులతో పోకూడదు
- "కనుమ" రోజు ప్రయాణించకూడదు
- ఏదన్నా పని ప్రారంభించడానికి మంగళవారం మంచిది కాదు
- నేల మీద గీతలు గీస్తే అప్పుల పాలు అయిపోతారు
- పడకగదిలోకి స్వయంగా అతిథులని ఆహ్వానించకూడదు
- సుమంగళిగా ఉన్న ఆడ వారు, బొట్టు ఎప్పుడూ పెట్టుకునే ఉండాలి
- నేల రాలిన పువ్వు పూజకి అర్హం కాదు
- ఆవులించినప్పుడు చెయ్యి అడ్డంపెట్టుకోవాలి. లేకపోతే దయ్యాలు మనలని ఆవహిస్తాయి
- సాయంత్రంపూట, సూర్యాస్తమయం అవుతున్న వేళలో పడుకోకూడదు
- సూర్యాస్తమయం తరువాత చెట్లకి నీళ్ళు పోయకూడదు. చెట్ల నుంచి పువ్వులు తుంచకూడదు
- దీపాలు పెట్టాక , ఎవరన్నా తోడుకి పెరుగు కాని మజ్జిగ కాని ఇమ్మంటే ఇవ్వకూడదు
- శుక్రవారం దీపాలు పెట్టాక డబ్బులు ఎవరికీ ఇవ్వకూడదు
- ఇంటి తాళం చెవులు ఎడమ చేతితో ఎక్కడా వదిలి పెట్టకూడదు

మీకు తెలిసినవి, మీరు పాటించేవి ఏవన్నా ఉంటే పంపించమని విజ్ఞప్తి.

మీ వంశీ

Keywords: nammakAlu, nammakamulu, superstitions in andhrapradesh, beliefs and customs of andhrapradesh, kASibhaTla, kamala, telugu prajala nammakAlu, achArAlu, Andhra prajalu pATinchE achaaraalu mariyu nammakamulu, rAyalaseema nammakAlu



PDF created with pdfFactory trial version www.pdffactory.com